సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 15, ఏప్రిల్ 2025 పేజీలు - 8

# ప్రజలు కేసీఆర్ కోసం ఎదురు చూస్తున్నారు

## – మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః ప్రజలు మాజీ సిఎం కేసీఆర్ కోసం ఎదురుచూస్తున్నారని, ఏప్రిల్ 27వ తరువాత హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ ఖాళీ అవుతుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరగనున్న బిఆర్‌ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభ తరలింపు కోసం సోమవారం పట్టణ పరిధిలోని లక్ష్మీ నర్సింహా గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో బిఆర్‌ఎస్ మిగతా 3లో

# ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు

## గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : నారసింహుని జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని సోమవారం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి శతఘటాభిషేకం ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వాతి నక్షత్రం సందర్బంగా భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో యాదాద్రి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ చేశారు. నారసింహుని జన్మనక్షత్రం సందర్బంగా శత కలశాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి శత కలశాలలోని జలాలకు ప్రత్యేక పూజలు చేసి పాలు, పెరుగుతో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ నరసింహునికి అష్టోత్తర శత ఘటాభిషేకం ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వామి వారి అష్టోత్తర శతఘటాభిషేకం పూజలో స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. యాదాద్రి ఆలయంతోపాటు అనుబంధ ఆలయంలో కూడా యధావిధిగా ఉత్సవాలు నిర్వహణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాస్కర్ రావు, డీఈఓ డి.భాస్కర్ శర్మ, ఆలయ సిబ్బంది, స్థానికులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని గిరిప్రదక్షిణ చేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే సమాజంలో

# ప్రతి ఒక్కరూ హక్కులు, బాధ్యతలను, పదవులను పొందగలుగుతున్నారు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ జిల్లా బ్యూరో**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు, బాధ్యతలను, పదవులను పొందగలుగుతున్నారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిఈఓ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ వల్లనే తాను ఐఏఎస్ కాగలిగానని, అదేవిధంగా భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ కావాలనుకునే విద్యార్థులకు ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి ఆని అన్నారు. సమాన విద్య, సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసినవే అని తెలిపారు. దేశంలో, ప్రపంచంలో ఎటువైపు చూసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా డ్రాఫ్టింగ్ కమిటీని రూపొందించడమే కాకుండా, ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని

# స్వర్ణగిరి శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామి వారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు.

# కోదాడలో గాలివాన బీభత్సం

## నేల రాలిన మామిడికాయలు,
## కూలిన చెట్లు, పలుచోట్ల విద్యుత్ స్తంభాలు
## నేలకొరిగిన వరి పంటలు, తడిసి ముద్దయిన ధాన్యం
## వరి, మామిడి రైతులను ఆదుకోవాలని
## మాజీ డిసిసిబి చైర్మన్ పాండురంగారావు విజ్ఞప్తి



కూలిన మామిడి చెట్లు



ధాన్యం రాశులపై కప్పిన పట్టాల పై నిలిచిన నీటిని తోడుతున్న రైతులు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలో ఆదివారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. చెట్లు విద్యుత్ స్తంభాలు చాలా వరకు నేలకొరిగాయి. ఇప్పటికే అనేక కారణాలతో దిగుబడి తగ్గి తీవ్రంగా నష్టపోతున్న మామిడి రైతుకు ములిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు మామిడి పంట పూర్తిగా నేల రాలడమే కాకుండా మామిడి చెట్లు వేళ్లతో సహా నేలకు ఒరిగాయి. వరి వేసిన రైతులు తీరా కోతకు వచ్చిన సమయంలో పైరు మొత్తం నేలకొరిగింది. దానం కేంద్రాల్లో వరి ధాన్యం తడిసి ముద్దయింది. పంట చేతికి వచ్చే దశలో రైతులకు తీరని నష్టం జరిగింది అని ప్రభుత్వం వెంటనే అధికారులతో పంట నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తారం పాండురంగారావు తో పాటు పలు రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పోషణ పక్షం కార్యక్రమం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణీలు, బాలింతలకు మొదటి వెయ్యి రోజుల సంరక్షణ, పౌష్టికాహారం ప్రాధాన్యత, ఆరోగ్య రక్షణ, పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించారు. పోషకాహారం తోనే మెరుగైన ఆరోగ్యం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్స్ ఆర్. సైదమ్మ, జె.నవనీత, ఏఎన్ఎం సరస్వతీ, ఆశకార్యకర్త ఏ.స్రవంతి పాల్గొన్నారు.

## తమ్మడపల్లి జాతర మహోత్సవం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో అలివేలు మంగ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ రథోత్సవం గ్రామ ప్రజల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నండూరు జగన్మోహన్ రెడ్డి అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మేకల జగన్ రెడ్డి, ఈరగోని వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపీపీ గండికోట హరికృష్ణ, సర్పంచ్ కొట్టం మాధవి రమేష్ యాదవ్, ఆయిలి లక్ష్మీ నరసింహా, కొండ గోవింద రెడ్డి, కొట్టం శ్రీనివాస్ యాదవ్, ఆయిలి నరసింహా, మేకల గోవర్ధన్ రెడ్డి, మొగిలి పుల్లయ్య, కొట్టం శివ యాదవ్, జంగయ్య, బావజీ, ఆయా పార్టీల నాయకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చాట్ల ముత్తయ్య మృతి బాధాకరం

### మాజీ శాసనసభ్యులు

### బొల్లం మల్లయ్య యాదవ్

మోతే, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ నాయకులు చాట్ల మధు తండ్రి చాట్ల ముత్తయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మోతె, రావిపహాడ్ గ్రామానికి చెందిన చాట్ల ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ముత్తయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ కోదాడ టౌన్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, ఉప్పుల మధు, మాజీ సర్పంచ్ కోటేష్, మండల నాయకులు రాంరెడ్డి, సీనియర్ నాయకులు కాకి సురేందర్ రెడ్డి, కోడి లింగయ్య, కాంపాటి వెంకన్న, దేవుల, గ్రామ శాఖ అధ్యక్షులు బాల ఉపేందర్, యువ నాయకులు చాట్ల ప్రభంజన్, పడిశాల వెంకటేష్, వడ్డే ఉపేందర్ ఉన్నారు.



## రాజీవ్ యువ వికాసం గడువుని ఈ నెలాఖరు వరకు పొడిగించాలి

### బీసీ యువజన సంఘం

### రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ



మునుగోడు, మేజర్‌న్యూస్ : యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరు వేల కోట్లతో ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం గడువును ఈ నెలాఖరు వరకు పొడిగించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేకమంది ఆన్‌లైన్ సర్వర్ ప్రాబ్లంతో చాలా మంది ఇప్పటికీ ఆన్లైన్లో నమోదు చేసుకోలేకపోయారని అవేదన వ్యక్తం చేశారు. అలాగే సెలవులు రావడంతో ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, తహసిల్దార్ కార్యాలయాలలో లక్షలలో పెండింగ్ ఉండడం వల్ల ప్రభుత్వాన్ని మరికొన్ని రోజులు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా మొట్టమొదటి సారిగా రాష్ట్ర రాజధానిలో ప్రభు త్వం అధికారికంగా పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు స్వాగతిస్తున్నాం అని తెలిపారు.బీసీ సంఘాలు కోరిన విధంగా రెండు ఎకరాల పార్కులో మహాత్మ పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా అసెంబ్లీలో 42 శాతం తీర్మానాన్ని ప్రవేశ పెట్టిన ఆమోదింప చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, బీసీల కోసం నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి తీర్మానం చేపించినందుకు అలాగే పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసేలా కృషి చేసినందుకు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాధరణ పొందిన మునుగోడు ఎమ్మెల్యే

## రాజన్నకు మంత్రి పదవి ఇవ్వాలి

### - మునుగోడు తాజా మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న

### - మంత్రి పదవి ఇస్తా అని మాట తప్పితే

### నిఖార్సైన కార్యకర్తలు సహించరు



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రజాధరణ పొందిన మునుగోడు ఎంఎల్ఏ రాజన్నకు మంత్రి పదవి ఇవ్వాలని మునుగోడు తాజా మాజీ సర్పంచ్ మీర్యాల వెంకన్న ఏఐసీసీ అధిష్టానానికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావే శంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పైన మాజీ మంత్రి వర్యులు జానారెడ్డి ధృతరాష్ట్రుని పాత్ర మానుకొవాలని కోరారు. గత ఎన్నికల ముందు రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పడ్డాక మంత్రి పదవి ఇవ్వకుండా ఆపడం సరికాదని హితవు పలికారు.భువనగిరి ఎంపీ టికెట్ గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చిన అధిష్ఠానం తప్పకుండా అమలు చేయాలన్నారు. ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తే వెనుకపడ్డ మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి పడుతుందని ప్రజలు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా తరతరాల నుండి మునుగోడు నియోజకవర్గానికి అన్యాయానికి గురిఅవుతుందని అవేదన వ్యక్తం చేశారు.ఒక ఎమ్మెల్యేకి మంత్రి పదవి ఇస్తాం అని మాట ఇచ్చి మాట తప్పితే పార్టీలో, ప్రజలలో పార్టీ పట్ల విశ్వసనీయత కోల్పోతారని మండిపడ్డారు. నిఖార్సైన కాంగ్రెస్ కార్యకర్తలు సహించబోరన్నారు. కావున జానా రెడ్డితో పాటు మిగతా అధిష్టానం నాయకులు తప్పుడు ఆలోచనలు మానుకొని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవికి అవకాశం ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికై పదవి ప్రమాణ స్వీకారం చేసిన

## దోటి నారాయణకు ఘన సన్మానం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గం చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికై పదవి ప్రమాణ స్వీకారం చేసిన దోటి నారాయణని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వారి స్వగృహం బీరెల్లిగూడెంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంక శంకర్, కొంక చంద్రయ్య, పగిళ్ల శ్రీరాములు, గుండెబోయిన రమేష్, గుండెబోయిన నరసింహ, ఎంపల్ల మహేష్, నెల్లికంటి బాలకృష్ణ, కర్నాటి రామకృష్ణ పాల్గొన్నారు.

### మాదగోని లక్ష్మమ్మ దశదిన కర్మకు హాజరై

## నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని రత్తిపల్లి గ్రామానికి చెందిన మాదగోని మారయ్య, బిక్షంల మాతృమూర్తి లక్ష్మమ్మ ఇటీవల ఆరోగ్యంతో మరణించారు సోమవారం ఆమె దశదిన కర్మ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ కార్యక్రమంలో పాల్గొని, లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, అనంత స్వామి, మాజీ సర్పంచ్ రాజేష్, పోగుల ప్రకాష్, ఈదుల కంటి కైలాసం, ముచ్చపోతుల శ్రీనివాస్, జంగిలి నాగరాజు, కోనేరు సృజన్, ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి పోర్టల్ వీడియో కాన్ఫరెన్స్

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం ఊరుమడ్ల గ్రామంలోని రైతు వేదికలో భూ భారతి పోర్టల్ ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, చిట్యాల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కోనేటి యాదగిరి, కొండ ఎల్లయ్య గౌడ్, ఏఈఓలు ప్రశాంత్, మనిషా, కృష్ణకుమారి, వీణ కుమారి, వాసుదేవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అద్దెల లింగారెడ్డి, పల్లపు బుద్ధుడు, పట్ల జనార్ధన్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలి

## మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బూడిద వాసు యాజమాన్యంతో ఏర్పాటు చేసిన రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ ను ప్రారంభించి మాట్లాడారు. యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకుని తమ కాళ్ళ మీద తాము నిలబడి ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బండపల్లి సాగర్, యడవల్లి మాజీ సర్పంచ్ గాజుల వెంకటయ్య, నాయకులు అనంతుల వెంకన్న, బూడిద శ్రీనివాస్, మొగుళ్ళ రమేష్, బండపల్లి మహేష్, బొడ్డుపల్లి గణేష్, మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖులను కలిసిన డిసిసి వైస్ ప్రెసిడెంట్ యాస జనతా రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇటీవల డిసిసి వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన యాస జనతా రెడ్డి సోమవారం గాంధీభవన్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్‌లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# ప్రజలు కేసీఆర్ కోసం ఎదురు చూస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్య నాయకుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మాజీ సిఎం కేసీఆర్ ప్రజలకు అన్యాయం జరిగితే బయటకు వస్తాడన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో 24 గంటల విద్యుత్ ప్రజలు, రైతులకు ఇబ్బందులు లేకుండా సరఫరా చేసిందన్నారు. విద్యుత్ సరఫరాలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ చెందిన పలువురు నాయకులు మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, బెల్లంకొండ అమర్‌గౌడ్, దొడ్డా నరసింహారావు, డిసిసిబి డైరక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, కిష్టపాటి అంజిరెడ్డి, అరిబండి సురేష్‌బాబు, రాపోలు నవీన్, మాజీ సర్పంచ్‌లు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి

## - తుంగ బాలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : పాదయాత్రకి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షుడు గేల్లు శ్రీనివాస్ యాదవ్, జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి, మాజీ శాసన సభ్యులు ఫైళ్ళ శేఖర్ రెడ్డి, మాజీ డిసిసిబి ఛైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాజీ కార్పొరేషన్ ఛైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ మరియు కల్లూరి రాంచంద్రరెడ్డి, బిఆర్ఎస్‌వి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఒగ్గు శివ కుమార్, ప్రవీణ్ రెడ్డి, కొంపల్లి నరేష్, పార్టీ నాయకులు, యువకులు విద్యార్థులు పాల్గొన్నారు. తుంగ బాలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంతో 2001లో ఏర్పడిన ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈనెల 27 న వరంగల్లో లక్షలాది మందితో నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుకుంటు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదినం సందర్భంగా చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమని చేప్పినట్టు తను రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఏర్పడినందువల్ల వారి జన్మదినం సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించి పాదయాత్రను ప్రారంభించడం జరిగిందని అన్నారు. 14 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్టీ అధినేత కేసిఆర్ నాయకత్వంలో పార్టీ పోరాటం చేసిందని తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో పది సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి జరిగింది. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానాన్ని కోట్లాది రూపాయలతో పునర్నిర్మాణం చేసి అభివృద్ధి చేసుకోవడంతో కొండలు కూడా గుడ్లు పెట్టవని వెక్కిరించారు. మా ప్రాంత భూములకు ఎంతో విలువ పెరిగిందని రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా పక్క రాష్ట్రాల నుండి కూడా వచ్చి మా ప్రాంతంలో భూములు కొనుక్కునే పరిస్థితి ఏర్పడిందని దానివల్ల ఇక్కడ ప్రజలు ఎంతో ఆర్థికంగా ఎదగడం జరిగిందని వారు అన్నారు. ఈ ప్రాంతం ఒక ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మారి ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభించడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు జిల్లా పరిపాలన కేంద్రం అందుబాటులో ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లాను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన 16 నెలల నుండి చాలా దయనీయమైన పరిస్థితి ఏర్పడి భూముల రేట్లు తగ్గిపోయి మళ్లీ పాత రోజులను తలపిస్తుందని అన్నారు. ఏ ఒక్క వర్గం ప్రజలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో సంతోషంగా లేరని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఇలవేల్పు ఐన యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి యొక్క ఆశీస్సులు పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఎల్లప్పుడూ ఉండాలని వరంగల్‌లో నిర్వహించే బారీ బహిరంగ సభ విజయవంతం కావాలని రానున్న రోజుల్లో పార్టీ తిరిగి మళ్ళీ అధికారంలోకి రావాలని లక్ష్మీనరసింహ స్వామిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు కర్ర వెంకటయ్య సట్టు తిరుమలేశ్, పల్లె సంతోష్, పాండు భువనగిరి నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఎం.డి.మున్నా భాను, భాస్కర్, కంకల మహేష్, అరవింద్, వంశి గౌడ్, రమేష్, భగత్ సింగ్, బాలసింగ్, భాను, శ్రీకాంత్, సాయి, పార్టీ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయంలో ఆభరణాలు, నగదు చోరీ




నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : పట్టణంలోని కమలానగర్‌లో గల సీతారామచంద్ర స్వామి దేవాల యంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ ప్రధాన ద్వారం తాళం పగుల కొట్టి గుర్తు తెలియని వ్యక్తులు లోపలికి ప్రవేశించారు. అమ్మ వారి ఆభరణాలు అయిన 15 గ్రాముల బంగారు ఆభరణాలు, 500 గ్రాముల వెండి ఆభర ణాలు, రూ.20 వేల నగదు దొంగలించుక పోయారు. ఇట్టి విషయంలో ఆలయ కమిటీ చైర్మన్ యడవెల్లి వెంకటరెడ్డి పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు.

# ప్రతి ఒక్కరూ హక్కులు, బాధ్యతలను, పదవులను పొందగలుగుతున్నారు

(మొదటిపేజీ తరువాయి)

1950, జనవరి 26 నుండి పూర్ణ రూపుకు తీసుకువచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి పోర్టల్‌ను ఈరోజు నుండే అమలులోకి తీసుకురా నుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఈ రోజే భూభారతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని, ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజని అన్నారు. మూఢనమ్మ కాలను పక్కనపెట్టి, ప్రతి మాటకు శాస్త్రీయత ఉండే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని, దాని ప్రకారమే మనందరం ముందుకెళ్తున్నామని అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ చదువును ఆయుధంగా తీసుకొని సామాజిక మార్పును తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఇతర దేశాలకు వెళ్లి చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించి మన దేశ పరిస్థితులను అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. సమానత్వం, సామాజిక న్యాయంతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే మనం ముందుకు వెళ్తున్నామని అన్నారు. శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం హక్కులు, చట్టాలను రూపొందించి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. నిమ్న కులంలో పుట్టి ఎన్నో అవమానాలకు గురై, చదువు నేర్చుకుని ప్రపంచ మేధావిగా నిలబడ్డారన్నారు. ప్రపంచంలోనే అనేక రాజ్యాంగాలను చదివి దేశ రాజ్యాంగాన్ని రచించారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ హక్కులను రూపొందించడం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి ప్రపంచ మేధావి మన దేశంలో పుట్టడం అందరికీ గర్వకారణమని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా సమానత్వం కోసం ప్రజాతంత్ర శక్తులందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అని పిలుపునిచ్చారు. మరో శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేశారని, ప్రపంచ మేధావులలో ఆయన ఒకరని, ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రమేష్, ఇన్చార్జి సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జెడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ బీసీ సంఘ నాయకులు చక్రహరి రామరా, ఇతర నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్సీలు భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

# రేపటి నుండి కోదాడ పారబాయిల్డ్ అండ్ రైస్ మిల్ హమాలి, డ్రైవర్ల సమ్మె

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ ప్రాంతీయ మిల్లర్స్ అసోసియేషన్, ఏఐటీయూసీ అనుబంధ సంఘాలైన మిల్లు డ్రైవర్ మరియు హమాలీల యూనియన్ల జాయింట్ సమావేశం కోదాడ ఏఐటియుసి కార్యాలయంలో హమాల్ యూనియన్ కార్యదర్శి పోతురాజు సత్యనారాయణ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ జీతభత్యాలు కూలీలు గత సంవత్సరం డిసెంబర్ 15 నాటికే కాల పరిమితి రెండు సంవత్సరాల అగ్రిమెంట్ పూర్తి అయినప్పటికీ మళ్లీ అగ్రిమెంట్ చేయకుండా కాలయాపన చేస్తూ ఉండటం వలన ఈనెల 16వ తేదీ నుండి సమ్మె చేయాలని సమావేశంలో నిర్ణయించడం జరిగిందని తెలియజేసినారు. ఈ సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు పోతురాజు సత్యనారాయణ రాఘవులు బాబు షేక్ సైదా కోటేశ్వరావు రాంబాబు సైదా శ్రీనివాస్ నాగులు సుధాకర్ షేక్ మీరా సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : అంటరానితనం పై ఎక్కుపెట్టిన ఆయుధం దురాహంకారం పై గొంతు ఎత్తిన స్వరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని పెన్‌పహాడ్ ఎస్ఐ కస్తాల గోపికృష్ణ అన్నారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి జరిపినారు. కార్యక్రమంలో భాగంగా ధూపహాడ్ గ్రామములో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అన్నారు. రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు కావలసిన అవసరాలను హక్కులను తెలిపిన గొప్ప మహానాయకుడు అని కొనియాడారు. ప్రజలకు రిజర్వేషన్లు హక్కులు కల్పించిన గొప్ప నాయకుడు అన్నారు. సమాజంలో ఎలా నడుచుకోవాలో రాజ్యాంగంలో క్లుప్తంగా రచించి ప్రజలకు అందించిన గొప్ప మహానీయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎడవెల్లి మధుబాబు, టిఎమ్ఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్, టిఎంఎస్ఎఫ్ అధ్యక్షులు రణపంగి శ్రావణ్ పూలే, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజేష్, గుగ్గిళ్ళ ప్రేమ్ కుమార్, జిల్లా శ్రీను, మాతంగి అరవిందు, గుంజ వెంకటేశ్వర్లు, నన్నెపంగ సైదులు, బిఆర్ఎస్ మండల నాయకులు ఎరుకల చంద్రశేఖర్ గ్రామ ప్రజలు మహిళలు భారీగా పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ మండల వ్యాప్తంగా సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత పౌరులకు కావలసిన హక్కులు అందించిన ప్రదాత అంబేద్కర్ అని ఎస్సై గోపికృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ పెన్‌పహాడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 134 జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ఈరోజు మన దేశం సమిష్టిగా ముందుకు సాగుతుందని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఎంతో పాటుపడ్డారని అన్నారు. యువత ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా క్రమశిక్షణతో ప్రయత్నించాలని, అనుకున్నది సాధించేవరకు ఓర్పుతూ ఉండాలని సూచించారు. చదువు చాలా ముఖ్యమైనదని, విద్యను అభ్యసించడంలో అలసత్వం ప్రదర్శించోద్దన్నారు. మరో ముఖ్య అతిథి టిపిసిసి కార్యదర్శి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ మహోన్నతుడని, అణ గారిన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ చేసిన కృషి అనిర్వచనీయమని, ఆయన మన కోసం రాజ్యాంగం అందించిన గొప్ప వ్యక్తి అని అంబేద్కర్‌ను స్మరించుకున్నారు. నేడు విద్యను అభ్యసిస్తున్నా, ఉద్యోగం చేస్తున్న, రాజకీయ రంగంలో ముందుకు వెళ్తున్న అదంతా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చలవే అని గుర్తు చేశారు. మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వగ్గు సోమన్న మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా అన్నింటికీ మించి సామాజిక సంఘసంస్కర్తగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఇవన్నీ కూడా అంబేద్కర్ ఉన్నతమైన విద్యను అభ్యసించడం వల్లనే సాధ్యమైందని కావున మనమందరం కూడా మూఢనమ్మకాలను వీడి విద్యను ప్రోత్సహించాలని కోరారు. చిన్నారులు, యువత విద్యను నిర్లక్ష్యం చేయకుండా ఇష్టంతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత విద్యను అభ్యసించుటకు ప్రోత్సహించాలనీ అన్నారు. దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా ఇన్చార్జ్ దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచానికే దిక్సూచి, మేధావి అంబేద్కర్ అని అన్నారు. ఆయన కృషి, ఆయన పోరాటాల ఫలితంగానే అసమానతలు లేకుండా రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నామన్నారు. ఆయన చూపిన బాటలో నడవాలని యువతకు సూచించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ దేశంలో అసమానతలు రూపుమాపడంలో అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వగ్గు సోమన్న, మాజీ సర్పంచ్ ఊరుకొండ రాధాకృష్ణ, టిఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడపూరి ఉపేందర్, ఆర్ఎంపి ల సంఘం మండల అధ్యక్షుడు గద్దల వెంకన్న, సింగల్ విండో డైరెక్టర్ గూడపూరి రవి, కమిటీ సభ్యులు కత్తి రవీందర్, వగ్గు ప్రవీణ్ ,గుడపూరిశ్రీనివాస్ హెచ్పిసిఎల్ బంకు మేనేజర్ సోమశేఖర్, ఒగ్గు రవి,పెరమయ్య, వగ్గు గోపి, ఒగ్గు సైదులు, మొలుగూరి బాబు, చిన్నపంగి నాగరాజు, మచ్చ నాగరాజు,దాసరి కోటయ్య, వగ్గు వెంకన్న, ఇటికాల శ్రీనివాస్, గండమల్ల నాగార్జున్, తదితరులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మర్రిగూడ మండల కేంద్రంలో అంబేద్కర్ వారసుల సంఘం నాయకులు మహేశ్వరం సతీష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అర్పించారు. మండల వ్యాప్తంగా అంబేద్కర్ యువజన సంఘాలు నాయకులు ఘనంగా మహానీయుడిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య,మండల నాయకులు మాల్ మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్,మాజీ సర్పంచ్ మాడెం శాంతమ్మవెంకటయ్య, జంగిలి లక్ష్మి ప్రసన్న రవి, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, ఎర్పుల శ్రీశైలం, పిఏసిఎస్ డైరెక్టర్ పగడాల లింగయ్య,మండల నాయకులు ఎలిమినేటి సత్తిరెడ్డి, రావుల రాములు, చాపల రవి, ఇందుర్తి నర్సింహా సెట్, మేతరీ శంకర్, షర్ఫుద్దీన్, గొట్టిముక్కల ప్రకాష్, కురంపల్లి జంగయ్య, గ్యార యాదయ్య, గ్యార వెంకటేష్, సిలువేరు యాదయ్య, మాధగోని శ్రీనివాస్, మాధగోని మహేష్ గౌడ్, సలవోజు బిక్శమా చారి, ఎర్పుల యాదయ్య, ఎర్పుల కృష్ణయ్య, ఎర్పుల వెంకటేష్, ఎర్పుల రమేష్, ఎర్పుల కృష్ణ, ఈసారపు లింగస్వామిలి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, మండల నాయకులు, గ్రామపెద్దలు, నేతలు పాల్గొని బాబాసాహెబ్ సామాజిక సమానత్వ సందేశాన్ని స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు.

**చిట్యాల :** భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చిట్యాల పట్టణములోని కనుక దుర్గ గుడి చౌరస్తాలో సోమవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని నార్కట్‌పల్లి సిఐ కె.నాగరాజు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం లో పాల్గొన్న వారికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఇన్సూరెన్స్ ఖచ్చితంగా ఇవ్వడం జరుగుతుంది అని, రక్తదానం చేయడం వల్ల మనకు సంబంధించినటువంటి వ్యాధులను నివారించవచ్చు అలానే రక్తదానం చేయటం వల్ల ఒకరి ప్రాణాన్ని కాపాడిన వాళ్ళము అవుతాము అని అన్నారు. రక్తదానం చేసి ఆ ఇన్సూరెన్స్‌తో మన కుటుంబానికి భరోసా ఉంటుంది కావున రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘము జిల్లా బాధ్యులు గుండెబోయిన సైదులు, కొల్లోజు శ్రీకాంత్, ఆసరా స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు మేడి హరికృష్ణ ఆగు అశోక్, సత్యనారాయణ, శివసాయి, రాజు, సోములు, మధు, చారి పాల్గొన్నారు.

**భువనగిరి :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు అన్నారు. సోమవారం భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం దగ్గర 134వ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డి.సి.పి అక్షాంక్ష్ యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి వివిధ సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఎస్సీ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే స్వాతంత్రం తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో దేశం ముందుకు పోతుందన్నారు. సమాజంలో బాధ్యతలను, పదవులను, సమాన విద్య, సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్ని అంబేద్కర్ రాజ్యాంగంలో రాసినవే అని తెలిపారు. దేశంలో, ప్రపంచంలో ఎటువైపు చూసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను స్పూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కృషి చేయాలన్నారు. చదువును ఆయుధంగా తీసుకొని సామాజిక మార్పును తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఇతర దేశాలకు వెళ్లి చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించి మన దేశ పరిస్థితులను అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. సమానత్వం, సామాజిక న్యాయంతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే మనం ముందుకు వెళ్తున్నామని అన్నారు. అణగారిన వర్గాల కోసం హక్కులు, చట్టాలను రూపొందించి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఎన్నో అవమానాలకు గురై, చదువు నేర్చుకుని ప్రపంచ మేధావిగా నిలబడ్డారన్నారు. ప్రపంచంలోనే అనేక రాజ్యాంగాలను చదివి దేశ రాజ్యాంగాన్ని రచించారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ హక్కులను రూపొందించడం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి ప్రపంచ మేధావి మన దేశంలో పుట్టడం అందరికీ గర్వకారణమని అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ రోజు ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి, జెఏసి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, కులాల సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి వసంతకుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్యామ్ సుందర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం, వివిధ సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ రాజకీయ నాయకులు, వివిధ సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి అధ్యక్షతన కోదాడ పట్టణ కేంద్రలోఅంబేద్కర్ విగ్రహ శుద్ధినీ ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు చికోటి ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చికోటి ప్రవీణ్, చల్ల శ్రీలతరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్‌కి భారత రత్న ప్రకటించింది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. బడుగు బలహీన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్‌కు సముచిత గౌరవం దక్కేలా చేయడంతో పాటు, ఆయన ఆశయాలకు అనుగుణంగా సుపరిపాలన అందిస్తోంది గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అని అన్నారు. అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించి, ఆయన ఆశయాలను తుంగలో తొక్కిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, అంబేద్కర్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు వెళుతోందని, కాంగ్రెస్ పార్టీ ఏనాడూ అంబేద్కర్‌ని పట్టించుకోలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, బిజెపి పార్టీ తుంగతుర్తి ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య, బిజెపి సీనియర్ నాయకులు నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య, వంగవీటి శ్రీనివాస్, సాతులూరి హనుమంతరావు, అన్ని మండలాల, అధ్యక్షులు, పదాధికారులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** దేశ ప్రజలందరికీ రాజ్యాధికారం హక్కు కల్పించిన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మాదిగ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఆమె అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు. కులాలు, మతాలు, వర్గాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు దేశ ప్రజలందరికీ అందేలా రాజ్యాంగం రచించిన మహానేత అంబేద్కర్ అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం ఆధారంగానే పరిపాలన జరిగిందని అన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ నువ్వు అసెంబ్లీలో ఆమోదింప చేయడమే కాక అంబేద్కర్ జయంతి రోజే ఎస్సీ వర్గీకరణ కమిటీ చైర్మన్‌గా ఉన్న మంత్రిఉత్తమ నేతృత్వంలో జీవోని విడుదల చేసి ముఖ్యమంత్రికి అందజేయడం హర్షణీయమని అన్నారు. ఇటీవల అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ కేంద్రంలో పరిపాలన కొనసాగుతుందని, దానిని కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో ఎదుర్కొంటామని అందుకు అందరూ కలిసి రావాలని కోరారు. అంబేద్కర్ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ మంచి రాజ్యాంగం రాశారని, ఆ రాజ్యాంగాన్ని పాటిస్తేనే ఆయనకు ఘనమైన నివాళులు అందుతాయి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క ఎస్సీ వర్గీకరణ బిల్లు, బీసీ కుల గణన లకు కృషి చేశారని వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ,బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమానికి పార్టీలకతీతంగా ముందుకు వచ్చి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. కోదాడ అంబేద్కర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్ కు నిధులు మంజూరు చేయాలని దళిత ఐక్యవేదిక నాయకులు కోరగా అంచనాలు వేయించి సిద్ధం చేస్తే వెంటనే మంజూరు చేస్తానన్నారు. మున్సిపాలిటీలో తొలగించిన కామాటీలను తిరిగి తీసుకునేందుకు రాష్ట్ర సచివాలయంలో అధికారులతో మాట్లాడి వారినిత్వరలో విధుల్లోకి తీసుకునేందుకు కృషి చేస్తానన్నారు. కోదాడలో బస్టాండ్ నిర్మాణానికి, చిలుకూరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఆకుపాములలో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయడంతో పాటు కోదాడలో అండర్ డ్రైనేజీ సిస్టం నిర్మాణానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి 450 కోట్లు మంజూరు చేయించారని వెల్లడించారు. ఈ సందర్భంగా దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. సభాధ్యక్షులు చింత బాబు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, మాజీ సర్పంచ్ పారా సీతయ్య,ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, కంభంపాటి శ్రీను, గంధం యాదగిరి, కత్తి వెంకటేశ్వర్లు, చీమ శ్రీను, గంధం పాండు, పంది తిరపయ్య, గంధం బంగారు, నెమ్మది సురేష్, పిడమర్తి బాబురావు,వంటిపులి వెంకటేష్ కుడుముల లక్ష్మీనారాయణ, గాలి శ్రీనివాస్ నాయుడు, పైడిమరి సత్తిబాబు, ఓరుగంటి ప్రభాకర్, వంగవీటి శ్రీనివాస్,యలమర్తి రాము, కర్ల విజయరావు, ఏపూరి సత్యరాజు, సోమపంగు శ్రీను తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అంబేద్కర్ జయంతిని వాడవాడలా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు.

**వలిగొండ :** సమాజంలో కుల వివక్షత అసమానతలు అంటరానితనం దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సామాజిక విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వలిగొండ ఎస్సై వి.యుగంధర్ గౌడ్ అన్నారు. సోమవారం వలిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జ్యోతిరావు పూలే జగ్జీవన్ రామ్ అనేక అసమానతలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన గొప్ప మహనీయులని వారి ఆశయ మార్గం లో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు సిపిఎం మండల కార్యదర్శి సిరిపంగి స్వామి సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య మాట్లాడుతూ అంబేద్కర్ కల్పించిన హక్కుల ను అవకాశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారన్నారు ఇంకా అంబేద్కర్ ఆశయ సాధన కోసం పోరాడాలని వారు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సభకు సాయిని యాదగిరి దుబ్బ దానయ్య సలవద్రి మహేందర్ అధ్యక్షుడు ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ శీలం స్వామి కొండూరు శ్రీరాములు ఎల్లంకి మహేష్ నానచర్ల రమేష్ సలిగంజి బిక్షపతి శంకర్ పోలేపాక మత్స్యగిరి మస్క నరసింహ కందుల అంజయ్య ఎర్ర మహేష్ సుద్దాల సాయికుమార్ మధు భాను లింగస్వామి బిక్షపతి గౌడ్ మల్లేశం గౌడ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**రాజపేట :** రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ అన్నారు. సోమవారం రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో డాక్టర్ బిఆర్అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. జై బాపు స్వాసంత్రం తీసుకొచ్చిన మహానుమవుడు మహాత్ముడు, జై బీమ్ రాజ్యాంగ నిర్మాతగా అన్ని కులాలకు మతాలకు వెనుకబడిన వర్గాలవారికి రాజ్యాంగంతో సమాన హక్కులు కల్పించిన మేధావి జన హృదయాలలో నిలిచిన మహానుభావుడు జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ రాజ్యాంగాన్ని కొత్తమంది వారికి అనుకునంగా మార్చలన్న విధానంతో ఉన్నవారి ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని మన రాజ్యాంగాన్ని మనమే కాపాడుకోవాలి రాజ్యంగా విలువలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యదేశ్,మాజీ సర్పంచ్ శ్రవణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బల్ల మహేష్,కటకం ప్రశాంత్,నరేందర్,గణేష్,బల్ల మురళీ,వెంకటేష్, కటకం శివ, డొంకెన భాస్కర్, చిన్న పోచయ్య,సంపత్,భాస్కర్,రచ్చ నర్సింలు,గణేష్,యాదగిరి మరియు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి డా.బి.ఆర్ అంబేద్కర్ అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని గోవిందాపురంలో లైన్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఆమె పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు పొందాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేనీ వీరయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, యరగాని నాగన్నగౌడ్, దొంతగాని శ్రీనివాస్‌గౌడ సాముల శివారెడ్డి, ఎం.డి అజీజ్‌పాషా, మాజీ కౌన్సిలర్లు పాలడుగు సౌజన్యధనంజయ్, బొల్లెద్దు జైలు ధనమ్మ, పాశం కోటమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లైన్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం వల్లనే ఈరోజు ఈ మైక్



పట్టుకుని మాట్లాడుగలుగుతున్నాం అని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా తిరుమలగిరి చౌరసస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసేటప్పుడు వెనకబడిన దళిత, వెనకబడిన వర్గాలకు మంచి చేయాలనే ఆలోచన చేశారని అంబేద్కర్ ఏ కులానికి ఏ మతానికి అంట గట్టకూడదని, ఎవరైతే వెనకపడ్డారో ఎవరైతే అణగదొక్కబడుతున్నారో వాళ్లకు మంచి చేయాలని ఆలోచించిన గొప్ప మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. ఆ రోజుల్లో విదేశాలకు వెళ్లి లండన్‌లో చదువుకోని తిరిగి వచ్చి మన కోసం రాజ్యాంగాన్ని రాసిన మహానుభావుడు మన అంబ్కేదర్ అని తెలిపారు. అంబేద్కర్ ఆలోచనలు మనమందరం పాటిస్తూ సమాజ హితానికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎల్సోజు చామంతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర యాదగిరి, బర్ల సోమనర్సయ్య, మార్కెట్ డైరెక్టర్ చెరుకు వేణురావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**గరిడేపల్లి :** భావితరాలకు ఆదర్శప్రాయుడు, ప్రపంచం గర్వించదగ్గ మేధవి డాక్టర్



బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి కొనియాడారు. సోమవారం మండల పరిధిలోని పొనుగోడు,రాయినిగూడెం గ్రామాల్లో జరిగిన అంబేద్కర్ 134వ జయంతి వేడుక లకు హజరైనారు. రాయినిగూడెంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నవ భారత నిర్మాణంలో అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు. ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారన్నారు. మాదిగ జాతి సోదరుల చిరకాల డిమాండ్ అయిన ఎస్సీ వర్గీకరణ ఒకవైపు, బీసీలకు రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు బీసీ కులగణన మరోవైపు నిర్వహించి సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చారిత్రాత్మక నిర్ణయమైన సన్న బియ్యం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. సంచలనాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటూ కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కార్యక్ర మంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అల్లం ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, కటికం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి, మాజీ సర్పంచ్ కడప దేవదానం పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** తుంగతుర్తి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ




చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, యావత్తు జాతికి నిత్య స్ఫూర్తి ప్రదాత కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నింపిన అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. భారతదేశ రాజకీయవేత్త, సంఘ సంస్కర్త అయిన బిఆర్.అంబేద్కర్ జ్ఞాపకార్థంగా ఆయన జన్మదినాన్ని ఏప్రిల్ 14ను అంబేద్కర్ జయంతిగా దేశవ్యాప్తంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మార్కెట్ డైరెక్టర్లు గ్రామశాఖ అధ్యక్షుడు రాంబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవాలయ చైర్మెన్ ఎలగందుల సంజీవ, దేవాలయ కమిటీ డైరెక్టర్లు పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ, గ్రామశాఖ అధ్యక్షులు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**అడ్డగూడూరు :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాయడంతోనే ప్రతి ఒక్క పౌరుడు తమ యొక్క హక్కులను వినియోగించుకుంటున్నారని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాయడం వల్లే రిజర్వేషన్ తనకు వర్తించడం వల్లే తను ఎమ్మెల్యే అయ్యాయని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. అనంతరం గురుకుల పాఠశాలలో గత నాలుగు రోజుల క్రితం కురిసిన వర్షానికి గాలి దుమారానికి ప్రహరీగోడ కూలడంతో మంగళవారం గురుకుల పాఠశాలకు హాజరై కూలిన ప్రహరీ గోడను గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజీనా చౌదరితో కలిసి ప్రహరీ గోడను పరిశీలించారు. కలిన ప్రహరీ గోడకు ఆరు లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. వీలైనంత త్వరలో ప్రహరీ గోడ నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, సింగిల్ విండో చైర్మెన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, ఇటికాల చిరంజీవి, పాశం సత్యనారాయణ, బాలెంల విద్యాసాగర్, చిత్తలూరు సోమయ్య, బాలెంల సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, కన్నెబోయిన గంగరాజు, బాలెంల సురేష్, మంటిపల్లి గంగయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** చిట్యాల పట్టణ కేంద్రంలోని కనకదుర్గ సెంటర్లో మహనీయుల విగ్రహాల వద్ద భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మహనీయుల విగ్రహాల నిర్మాణ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి, బాబా సాహెబ్ అంబేద్కర్ భారత దేశ రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి దిక్సూచిని చూపిండని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు



మరువలేని అని అన్నారు.ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి సిఐ కె నాగరాజు, పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది పంతంగి శోభన్ బాబు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, బిజెపి పార్టీ నాయకులు చిఖలం మెట్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపూరి యాదయ్య, బెల్లీ సత్తయ్య, ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ మెంబర్ గుండె బోయిన సైదులు, ఆగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**హాలియా :** బాబాసాహెబ్ డా.“బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతినీ మాల






మహానాడు సీనియర్ నాయకుడు నామ లింగయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్వో రఘు, హాలియా బస్టాండ్ వద్ద ఘనంగా జరుపుకోవడం జరిగినది, సమానత్వదివాస్ జ్ఞానదివాస్ దినోత్సవముగా దేశము జరుపుకుంటుంది. బాబాసాహెబ్ రాజ్యాంగ నిర్మాతనే కాదు మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రి కూడా సమాజోద్దారుకుడిగా మహిళా,కార్మిక హక్కులు, బీసీ హక్కులు రిజర్వేషన్లు.సమాజ వివక్షత అసమానతలు,అంటరానితనం కులనిర్మూలణ కోసం, సామాజిక న్యాయం కోసం.దేశాప్రజలకు విద్యా,వైద్యం.కోసం,మానవత్వం కోసం అసమానతలు లేని దేశం కోసం మహనీయుడి పోరాటన్ని చూసి ప్రపంచం గర్వించింది..విశ్వ గురువు బుద్ధుడు అయితే విజ్ఞానానికి విశ్వ గురువు గా బాబా సాహెబ్ చరిత్ర లిఖించాడు. ఆయన త్యాగం వేల కట్టలేనిది..కొడుకులను ఒక కూతురు, అర్ధంగి రామబాయ్ ని కోల్పోవడం జరిగింది, ఆయన నిస్వార్ధ సేవలు,ఆయన విజ్ఞానం,ఆయన పోరాటాలు అందరి హక్కులను సాధించి పెట్టయి. ప్రపంచానికి శాంతి/ధ్యానం /అహింసాను అందిస్తే..గౌతమబుద్ధిడి బాటలో ప్రపంచానికి విజ్ఞానాన్ని అందించాడు. ప్రతి ఒక్కరు ఎక్కడ అన్యాయం జరిగితే న్యాయం చేసుకోవడం కోసం జైభీమ్ నినాదలు. ఆయుధంగా మారుయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రఘు, ఎమ్మార్వో సీనియర్ అసిస్టెంట్ చకిలం రామారావు, మాజీ ఎంపీటీసీ జంగయ్య, మోటమర్రి వెంకటేశ్వర్లు, రెడ్డిమల్ల సురేష్, బుచ్చయ్య, మోటమర్రి సురేందర్, యువ నాయకుడు నామ సూర్య కుమార్, ఎమ్మార్పిఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గార్లపాటి ప్రసాద్, నంద్యాల ఎలిషా రావు, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ మీసాల వెంకటేశ్వర్లు, సత్రశాల కోటయ్య, జంగాల మధు, జక్కల కిరణ్ ,కొండలు, నగేష్ ,వెంకటయ్య, సైదులు, జే.నాగార్జున పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని హాలియా బస్ స్టాప్ వద్ద ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, వర్ర వెంకటరెడ్డి ,మాజీ ఎంపీపీ ఏడుకొండలు, చేగొండి కృష్ణ, సురభి రాంబాబు, దొర పెల్లి వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, బదిలీ పెద్ద సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చల్మెడ గ్రామంలో నూతనంగా



నిర్మించిన బాబు జగ్జీవన్ రావ్ భవన్ లో భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి సంఘం నాయకులు, గ్రామస్థులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పోగుల ప్రకాష్, కొంక శంకర్, కొంక చంద్రయ్య, కర్నాటి రామకృష్ణ, పగిల్ల శ్రీరాములు, గాదెపాక యాదయ్య, నర్సింహ, నందిపాటి అశోక్, నందిపాటి యద్దయ్య, నందిపాటి కిరణ్, గుండెబోయిన నర్సింహ, యంపల్ల మహేష్, గుండెబోయిన రమేష్, బండమీది గోపాల్, నెల్లికంటి బాలక్రిష్ణ, సైదులు, శరత్, భగత్, సాయి, ఎల్లయ్య, శ్రీను, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్



134వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, పచ్చలకట్ట సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున అంబేద్కర్ అభిమానులు భీమ్ యాత్ర కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శిగా పోత్నక్ ప్రమోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ యండి అవేస్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పిసిసి సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేశ్, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం.డి.మదర్, చల్లగురువుల రఘుబాబు, నాగారం శంకర్, వడిచర్ల కృష్ణ యాదవ్, ఐలాపురం బాబు, బర్రె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



**భువనగిరి :** భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది అనంతరం హైదరాబాద్ చౌరస్తా నుండి నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ మరియు మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య నాయకులు గాదె నరేందర్ రెడ్డి, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఇట్టబోయిన గోపాల్, ఎడ్ల సత్తిరెడ్డి, అబ్బగాని వెంక టేష్, మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, అజీముద్దీన్, కస్తూరి పండు, తుమ్మల పాండు, కుశంగల రాజు, బర్రె రమేష్, ఎన్నబోయిన జాంగిర్, తాడూరు బిక్షపతి, వెల్దుర్తి రఘునందన్, సిద్దుల పద్మ, రత్నపురం పద్మ, వనజ, బబ్లు, అంజాద్, ఇస్మాయిల్, రహీం, రాకల శ్రీనివాస్, కంచి మల్లయ్య, సుభాష్, సురేష్, శివకుమార్,నాగు, నితీష్, సూరజ్ సైదులు, సతీష్ గౌడ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** ఎమ్మార్పియస్ ఓసి, ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో–



ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డా,, బీ.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను – సామజిక న్యాయం అంటే సమాన పంపిణినే అని సూచించిన మహనీయ అంబేద్కర్ మార్గం లోనే ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నాం – భవిష్యత్ లో సబ్బండ వర్గాల సమస్యల సాధనకై ముందుకు సాగుతాం. పీడిత వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (యం) మండల కేంద్రంలోని భువనగిరి – మోత్కూర్ మెయిన్ రోడ్డు వద్ద అంబేద్కర్ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మార్పియస్, ఓసీ, ఎస్సీ, ఎస్టీ,బీసి మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు – ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. అంబేద్కర్ జీవితం సమకాలిక సమాజానికి, ముఖ్యంగా యువతరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహనీయుడు అంబేద్కర్ సూచించిన సామాజిక న్యాయం అంటే సమాన పంపిణి అనే సూత్రంతోనే ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో 30 ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసి ఎస్సీలలో ని అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం సమాన అవకాశాలు అందడం కోసం సమాజంలోని అన్ని వర్గాల ప్రజల మద్దతుతో ఎస్సీ వర్గీకరణ చట్టం సాధించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్, ఓసీ ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ సంఘాల నాయకులు ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ, బోడ స్వామి మాల,గట్టు రాములు మాదిగ, రంగా స్వామి గౌడ్, గట్టు శంకర్ మాదిగ, యం.డీ.శానూర్, గట్టు శేఖర్ మాదిగ, రమణ రెడ్డి, మంద చంద్రయ్య మాదిగ, శ్రీనివాస చారి, గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ, మందుల విజయ్ మాదిగ, శిగ మల్లేష్ గౌడ్, భట్టు సైదులు మాదిగ, కందుల మల్లేష్ మాదిగ, సుంచు స్వామి మాదిగ, ఇంద్రపల్లి కళ్యాణ్ బైండ్ల, సూరరం మహేష్ మాదిగ, జర్నలిస్టులు దబ్బేటి దయానంద్ గౌడ్, ఎలిమినేటి నగేష్, చెరుకు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు దడిపల్లి వెంకన్న, మందుల శ్రీధర్ మాదిగ, జామ కరుణాకర్ మాదిగ, కృష్ణ మాదిగ, వనం రవి, కదిరే ఎల్లా స్వామి తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. చింతపల్లి మండలం చాకలిశేరిపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాచర్ల. శ్రీశైలం, ఉడతల శీను, మామిడి అంజయ్య, ఆఫ్రోజ్, పగడాల నర్సింహ, వెంకటేష్, సైదులు, పెద్ద యాదయ్య, గోవర్ధన్, శంకర్ పగడాల, పోల్ మధు, పగడాల వినోద్, గ్యార పుల్లయ్య, పోలె గోపాల్, రామకృష్ణ, రవీందర్, శివ శంకర్, పగడాల సతీష్, పగడాల ప్రవీణ్, పగడాల శివ, పోలే సందీప్, పగడాల ప్రవీణ్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా చింతపల్లి మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహిసిల్దార్ ఆఫీస్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. చింతపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు. గోడకొండ్ల, మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. పలువురు నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. గోడకొండ్ల





గ్రామంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం సాగర్ హైవే పై భారీ ర్యాలీ నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు. తక్కలపల్లి, పీకే మల్లేపల్లి, కురుమేడు, వింజమూరు గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

అంబేడ్కర్ కొందరి వాడు కాదు అందరివాడని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర



నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఎర్ర వెంకటయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు సమాజానికి ఒక శక్తి అని కూడా మనం చెప్పుకోవచ్చు ఎందుకంటే చాలా మామూలు స్థాయి నుంచి చిన్న కుటుంబం నుంచి వచ్చినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ ఇవాల ప్రపంచమే గర్వించదగ్గ గొప్ప మేధావిగా ఎదగడమే కాకుండా ఈ దేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించినటు వంటి మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ని ఆయన కొనియాడారు. భారతదేశానికి సంబంధించినటు వంటి మొత్తం రాజ్యాంగాన్ని నిర్మించినటువంటి మహానేత మహా మేధావి మరి మన బాబాసాహెబ్ అంబేద్కర్ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి ఆ రాజ్యాంగంలో ఉన్నటువంటి ప్రతి అక్షరం వారు రాసింది వారు నిర్మించినదే అనేటు వంటి విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఎర్ర వెంకటయ్య, వర్కాల గ్రామ మాజీ సర్పంచ్ వింజమూరి రవి, వింజమూరి కృష్ణయ్య, ఎర్ర జగన్, మాసని పెద్దయ్య, చెట్టిపల్లి రవీందర్, ప్రొఫెసర్ చెట్టిపల్లి మల్లికార్జున్, ఆరెకంటి యాదయ్య, ఆరెకంటి యాదగిరి, ఎలిమినేటి నర్సింహా, చెట్టిపల్లి రాములు, నల్ల శంకర్, ఆరెకంటి మురళి, చెన్నయ్య, గంటెల ఆంజనేయులు, చెట్టిపల్లి చిరంజీవి, ఆరెకంటి కోటేష్, జగన్, ప్రసాద్, భార్గవ్, గార్లపాటి వెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లంకి అశోక్, వందనపు ఆంజనేయులు, ఎల్లంకి చంద్రశేఖర్, అజహార్, సిమర్ల కృష్ణ యాదవ్, పార్టీ నాయకులు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఆరోగ్య శిబిరంలో ప్రజలకు బీపీ, షుగర్, బరువు వంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్ర మంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి, బట్టుమధు, గుండ్రెడ్డి సైదిరెడ్డి,షేక్ యూసూఫ్, పూర్వ అధ్యక్షులు సుంకర క్రాంతికుమార్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, చిలకరాజు శ్రీను, విశ్వనాథం చిత్రం, మూలగుండ్ల వెంకట్‌రెడ్డి, బసవ కోటేశ్వరరావు పాల్గొన్నారు.



### అకాల వర్షంతో

# నష్టపోయిన రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు మండలం శారాజిపేట, టంగుటూరుతో పాటు పలు గ్రామాలలో కురిసిన ఆకాల వర్షాల వల్ల వరి పంటలు, మామిడి, సపోటా తోటలను, కూలిన ఇళ్లను సందర్శించి నష్టపోయిన రైతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరామర్శించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకి ఫోన్ చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. సంబంధిత అధికారులకు ప్రత్యేక దృష్టితో ప్రతి రైతు యొక్క నష్టపోయిన పంటను, తోటలను నష్టం అంచనా వేయాలని ఆదేశాలిచ్చారు. కౌలు తీసుకుని వ్యవసాయం చేసిన రైతులు కన్నీరు మున్నీరవుతుంటే బీర్ల అయిలయ్య ఓదార్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ కోరారు. సోమవారం మోత్కూర్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మె ల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ఆ మాటను నిలబెట్టుకోవాలన్నారు. ఎంపీ ఎన్నికల్లో మిగతా స్థానాల్లో మంత్రులకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తే, భువనగిరి పార్లమెంట్‌కు ఇన్చార్జిగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారని, జనాల్లో ఆయనకున్న మంచి పేరు, నిబద్ధత ఉన్న నాయకునిగా గుర్తించే అధిష్టానం ఇన్చార్జిగా పెట్టిందని, మంత్రులు ఇన్చార్జిలుగా ఉన్న స్థానాలను గెలిపించుకోలేక పోయారని, కానీ 2 లక్షల పైగా ఓట్ల మెజార్టీతో భువనగిరి ఎంపీ స్థానాన్ని గెలిపించి రాజగోపాల్ రెడ్డి తన సత్తా ఏమిటో చూపించారన్నారు. బహిరంగ సభల్లో సైతం రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామంటేనే కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేశారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టీ అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు లేకున్నా రాజగోపాల్ రెడ్డి ఒక్కరే పార్టీ పక్షాన నిలబడి ఎమ్మెల్సీగా గెలిచి కష్టకాలంలో పార్టీని నిలబెట్టారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా రాజగో పాల్ రెడ్డికి మంత్రి పదవి రాకుండా మాజీ మంత్రి జానారెడ్డి అడ్డుపడడం సమంజసం కాదని, సుమారు 30 ఏళ్లు మంత్రిగా చేసిన జానారెడ్డికి ఆనాడు గుర్తుకు రానిది ఇప్పుడు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు మంత్రి పదవులు ఇవ్వాలని రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకుండా అడ్డుపడడం అన్యాయం అన్నారు. కార్యకర్తలకు, పార్టీకి రాజగోపాల్ రెడ్డి కొండంత అండ అని, తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పార్టీ కార్యకర్తలను పట్టించుకోకపోయినా కోమటిరెడ్డి బ్రదర్స్ అన్ని విధాల కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారని, కార్యకర్తలు నమ్మిన లీడర్స్ కు మంత్రి పదవి ఇస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ డైరెక్టర్ ఎండి. సమీర్, మండల ప్రధాన కార్యదర్శి బుషిపాక రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి కారుపోతుల వెంకన్న, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మెంట నగేష్, ఎరసానిపల్లి సందీప్, మెంట సురేష్, మహిళా కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు అన్నెపు పద్మ, ముద్దం జయశ్రీ, కుర్మిళ్ల ప్రమీల, మంగమ్మ, సోమ నర్సమ్మ,గడ్డం లక్ష్మయ్య, కస్తూరి వీరసామి, కందుకూరి మురళి, మునీర్, కుర్మిళ్ల రాములు, జంగ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

మోతె, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని విభళపురం గ్రామానికి చెందిన మొక్క రమేష్ కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, మండల నాయకులు మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి, కాంపాటి ఎంకన్న, దేవలనాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు మైనంపాటి ప్రభాకర్ రెడ్డి, బొర్రాజు సతీష్, పాడిశాల వెంక టేష్, శేషగిరి, వీరస్వామి, మహేష్ పాల్గొన్నారు.



# భూ భారతి పై సీఎం వీడియో కాన్ఫరెన్స్



కోదాడ, మేజర్‌న్యూస్ : రేవంత్ రెడ్డి అన్న దాతల భూముల సమస్యల పరిష్కారం కోసం ధరణి స్థానంలో పెట్టిన భూ భారతినీ సోమవారం ప్రారంభించిన సందర్భంగా అనంతరం కాపుగల్లు రైతు వేదికలో ముఖ్యమంత్రితో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రంధాలయం చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగరావు కోదాడ, కాపుగల్లు పిఏసిఎస్ ఛైర్మెన్స్, కోదాడరూరల్ మండల కాంగ్రెస్ పార్టీవైస్ ప్రెసిడెంట్ సీతారామారెడ్డి అగ్రికల్చర్ ఆఫీసర్ రజిని, ఛలసాని జగన్, రైతులు నర్రా గురవయ్య, నల్లూరి రవి, సుబ్బారావు అనబత్తుల, మీగడ లింగయ్య, గుండెబోయిన వీరబాబు, కోపూరి కోటేశ్వరరావు, లెక్కల శ్రీనివాస్, చల్ల కొండా, వీరాపునేని కొండయ్య, నర్రా పానయ్య, నర్రా వేణు, నంబూరి ప్రవీణ్, చింతల పేరయ్య, స్వామి, శంకరచారీ, దేవరశెట్టి శ్రీనివాస్, ముత్తవరపు వీరబాబు, జిల్లపల్లి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# సువర్ణ శ్రీ జ్యూయలర్స్ షాప్‌ను ప్రారంభించిన మాజీ జెడ్పీటీసీ



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడడ్ మండల కేంద్రంలోని నాంపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సువర్ణ శ్రీ జ్యూయలర్స్ షాప్‌ను సోమవారం మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో అన్ని రకాల ఆధునిక బంగారు ఆభరణాలు లభించే పెద్ద షాపును ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. సువర్ణ శ్రీ జ్యూయలర్స్ యజమానులు తరిటె సుధాకర్, తరిటె రమణయ్య, జాజం సాయిలు మాట్లాడుతూ తమ వద్ద అన్ని రకముల కేడియం బంగారు ఆభరణాలు సరసమైన ధరలకు లభిస్తాయని, మొదటి 15 రోజులు ఆభరణాల తయారీ చార్జీలు(మజూరీ) ఉండవని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ మహాసభ అధ్యక్షులు జాల చిన్న సత్తయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ కుప్ప రాములు గౌడ్, మాజీ సర్పంచ్ సయ్యద్ మియా, ఉప సర్పంచ్ పగిళ్ల లాలయ్య,రావుల సైదులు (ఆర్.ఎస్) గౌడ్, జాల యాదయ్య, వెలుగు యాదయ్య నుదిరాజ్, రావుల కొండలు (టీ.కే) గౌడ్, రావుల శ్రీనివాస్(టీ.ఎస్) గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః పట్టణంలో గల సబ్ కలెక్టర్ కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిటి కృష్ణయ్య, అబ్బాస్, ఉమెర్ భేగం, రవీందర్‌రెడ్డి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, హిమబిందు, మౌలానా, శ్రావణి, అమీర్, అంజి, వినోద్ పాల్గొన్నారు.

